ఊరుగొండ వద్ద రోడ్డుపై ధర్నా చేస్తున్న రైతులు

తూకంలో మోసంపై రైతుల ధర్నా

దామెర, మార్చి 23 : వరంగల్–భూపాలపట్నం జాతీయ రహదారిపై ఊరుగొండ వద్ద ఆదివారం రైతులు ధర్నాకు దిగారు. మక్కజొన్న, ధాన్యం బస్తాలతో ఉన్న ట్రాక్టర్లను రోడ్డుపై పెట్టి ఆందోళనకు దిగడంతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ పూర్తిగా స్తంభించింది. మూడు కిలోమీటర్ల మేరకు ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోవడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, అటువైపుగా వెళ్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేశ్‌రెడ్డి ధర్నా ప్రదేశానికి చేరుకున్నారు. ఆందోళన చేస్తున్న శాయంపేట మండలం పత్తిపాక, ఆత్మకూరు మండలం కామారం గ్రామానికి చెందిన రైతులతో మాట్లాడి సమస్యను తెలుసుకున్నారు. మణికంఠ, శ్రీహనుమాన్ వేబ్రిడ్జి తూకంలో ట్రాక్టర్ ఒక్కంటికి 60కిలోల నుంచి క్వింటాల్ వరకు మోసం చేస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వేబ్రిడ్జి నిర్వాహకులు తప్పుడు తూకంతో తమను మోసం చేస్తూ ఆర్థికంగా నష్టం చేస్తున్నారన్నారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే రేవూరి పరకాల ఆర్డీవో నారాయణ, జిల్లా సివిల్ సప్లయ్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి తూకంలో వస్తున్న తేడాపై విచారణ జరిపి అందుకు బాధ్యులైన వేబ్రిడ్జి నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీంతో రైతులు శాంతించి ధర్నాను విరమించారు. కార్యక్రమంలో రైతులు సోమేశ్వర్, రాజకొమురయ్య పాల్గొన్నారు.

టార్గెట్ టెన్షన్

- మానసిక ఒత్తిడిలో బల్దియా ఉద్యోగులు
- షోకాజ్ నోటీసులు, సస్పెండ్ హెచ్చరికలతో వణుకు
- మిగిలింది ఎనిమిది రోజులే..

వరంగల్, మార్చి 23 : బల్దియా ఉద్యోగులపై టార్గెట్ల కత్తి వేలాడుతున్నది. రోజు వారీ లక్ష్యం చేరుకోకుంటే షోకాజు నోటీసులు, సస్పెండ్‌లు అంటూ కమిషనర్ హెచ్చరికలతో ఉద్యోగులు మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు. మరో 8 రోజుల్లో ఆర్థిక సంవత్సరం ముగిస్తున్న తరుణంలో టార్గెట్లు సాధించాలని పన్నుల విభాగం సిబ్బందిపై ఒత్తిడి పెంచుతున్నారు. ఆర్‌వో నుంచి బిల్ కలెక్టర్ వరకు రోజు వారీగా టార్గెట్లను ఫిక్స్ చేయడంతో ఒత్తిడికి గురవుతున్నారు. పన్నుల వసూళ్లపై ముందస్తు ప్రణాళికలు చేయకుండా ఆర్థిక సంవత్సరం ముగిసే రెండు నెలల నుంచి ఉద్యోగులపై ఒత్తిడి పెంచడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏడాది పొడువునా అనేక సర్వేలు, ఇతర ప్రభుత్వ కార్యక్రమాలకు వినియోగించుకొని ఇప్పుడు టార్గెట్లు విధించడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. నగరంలోని అనేక వెనుకబడిన ప్రాంతాలతో పాటు విలీన గ్రామాల్లో పన్నుల వసూళ్లు అంతంతమాత్రమే కాదు. దీంతో ఆయా ప్రాంతాల్లో వసూళ్ల విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది టార్గెట్లు చేరుకోలేక సతమతమవుతున్నారు.

నోటీసులతో వణుకు..

షోకాజ్ నోటీసులతో బల్దియా ఉద్యోగులు వణికిపోతున్నారు. పన్నుల వసూళ్ల టార్గెట్ చేరుకోలేదని కమిషనర్ ఇప్పటికే పదుల సంఖ్యలో ఉద్యోగులకు షోకాజు నోటీసులు ఇచ్చారు. అసవరం అయితే సస్పెండ్ చేస్తానని హెచ్చరిస్తున్నారు. దీంతో స్లమ్స్, విలీన గ్రామాల్లో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది ఆందోళనకు గురవుతున్నారు. కమర్షియల్, అభివృద్ధి చెందిన కాలనీల్లో పన్నుల వసూలవుతున్నాయి. వెనుకబడిన, విలీన ప్రాంతాల్లోనే కష్టంగా మారింది. కమిషనర్, అదనపు కమిషనర్, ట్యాక్సేషన్ అధికారులు ఈ ప్రాంతాల్లో పర్యటిస్తే తమ సమస్యలు తెలుస్తాయని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

అందరికీ పన్నుల వసూళ్ల విధులు..

ఏ విభాగం అని కాదు అందరూ పన్నుల వసూళ్లలో ఉండాలి అంటూ ఆదేశాలు ఇవ్వడంతో ఇతర విభాగాల పనులు కుంటుపడుతున్నాయి. ముఖ్యంగా ప్రజారోగ్య విభాగానికి చెందిన సీఎంహెచ్‌వో, ఎంహెచ్‌వో, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు అంతా పన్నుల వసూళ్ల విధుల్లో ఉన్నారు. దీంతో ప్రజారోగ్య విభాగం పనులు కుంటు పడుతున్నాయి.

ముందస్తు ప్రణాళికలపై దృష్టి లేదు..

బల్దియా అధికారులు పన్నుల వసూళ్లపై ముందస్తు ప్రణాళికలు రూపొందించడంలో విఫలమయ్యారు. ప్రతి ఏడాది పన్నుల వసూళ్ల లక్ష్యం ముందే ఉంటుంది. దాన్ని చివరి రెండు నెలల్లో సాధించాలని టార్గెట్లు పెట్టడం కంటే లక్ష్యాన్ని చేరుకోడానికి కార్యచరణ రూపొందించడంపై అధికారులు దృష్టి పెట్టడం లేదు. ఏడాదిలో పన్నుల లక్ష్యాన్ని మూడు నెలల చొప్పుల విభజించి టార్గెట్లు విధిస్తే చేరుకోవడం ఈజీగా ఉండేది. అలా చేయకుండా కేవలం రెండు నెలల నుంచి టార్గెట్లు విధిస్తుండడంతో ఉద్యోగులు సతమతమవుతున్నారు.

అమరవీరులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల త్యాగం మరువలేనిది

హనుమకొండ చౌరస్తా : మహనీయుల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాలనీవాసులు

హనుమకొండ చౌరస్తా/శాయంపేట, మార్చి 23 : గ్రేటర్ 5వ డివిజన్‌లోని హనుమాన్‌నగర్ ఫేజ్–1 కాలనీలో భారత మాత ముద్దు బిడ్డలు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి నిర్వహించారు. బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్య పోరాటంలో అమరులైన వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని, వారి త్యాగం మరువలేనిదన్నారు. కార్యక్రమంలో మొట్ల శ్రీనివాస్, కుమార్‌రెడ్డి, సిరిమల్లె ప్రవీణ్, మాదారపు ఉదయ్‌కిరణ్, చిర్ర శ్రవణ్, రాజ్‌కుమార్, వెంకటేశ్, రవికిరణ్, ఉపేందర్ పాల్గొన్నారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల పోరాట స్ఫూర్తితో కుల, మత, దోపిడీ, ఆర్థిక అసమానతలకు వ్యతిరేకంగా, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఉద్యమాలు ఉధృతం చేద్దామని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహారావు పిలుపునిచ్చారు. కాకతీయ విశ్వవిద్యాలయం మొదటి గేటు ఎదుట, గర్ల్స్ హాస్టల్స్‌లో షహీద్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లను స్మరిస్తూ వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కేయూ ప్రధాన కార్యదర్శి కావ్య, ఉపాధ్యక్షులు అనూష, గణేశ్, వంశీ, సహాయ కార్యదర్శులు, యాదగిరి, చందన, కోశాధికారి సంగీత పాల్గొన్నారు. యువతలో నెలకొన్న శక్తిసామర్థ్యాలను పాలకుల విధానాలు నిర్వీర్యం చేస్తున్నారని ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి ఎన్‌రెడ్డి హంసారెడ్డి అన్నారు. శాయంపేటలో భగత్‌సింగ్, రాజగురు, సుఖ్‌దేవ్‌ల చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. అనంతరం పార్టీ డివిజన్ కార్యదర్శి నీల రవీందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విప్లవ వీరులు బ్రిటిష్ సామ్రాజ్యంపై గర్జించి దేశ స్వాతంత్రం కోసం ఉరితాళ్లను ముద్దాడి అమరత్వం పొందారన్నారు. కాంగ్రెస్, బీజేపీ తమ స్వార్థ ప్రయోజనాల కోసం దేశాన్ని, రాష్ట్రాలను ఆగం చేస్తున్నాయన్నారు. నాయకులు గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి, మహ్మద్ ఉస్మాన్ ఉన్నారు.

రేపు ఉచిత 'రుమటాలజీ' వైద్య శిబిరం

హనుమకొండ చౌరస్తా, మార్చి 23 : హనుమకొండ కాకాజీకాలనీలోని శ్రీఏషియన్ రుమటాలజీ సెంటర్‌లో ఈ నెల 25న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటలకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రముఖ సీనియర్ రుమటాలజిస్ట్, ఇమ్యునాలజిస్ట్ సునీల్ తెలిపారు. మోకాళ్ల నొప్పులు, మెడ, నడుము నొప్పులతో బాధపడేవారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని, ఈ శిబిరంలో ఎముకల సాంద్రత పటుత్వాన్ని తెలిపే బీఎండీ టెస్ట్ (రూ.3 వేలు) ఉచితంగా చేయనున్నట్లు పేర్కొన్నారు. 9966554455, 7893588057 నంబర్లలో పేర్లు రిజిస్టర్ చేసుకోవాలని నిర్వాహకుడు మధుకర్ తెలిపారు.

కనులపండువగా ఐనవోలు మల్లన్న కల్యాణం

స్వామి కల్యాణ మహోత్సవ పూజ కార్యక్రమంలో పాల్గొన్న మార్నేని రవీందర్‌రావు, భక్తులు

ఐనవోలు, మార్చి 23 : బలిజె మేడాలమ్మ, గొల్ల కేతమ్మ సమేత ఐలోని మల్లికార్జునస్వామి కల్యాణ మహోత్సవం ఆదివారం కనుల పండువగా జరిగింది. కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. పూజా కార్యక్రమాల్లో టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, మాజీ ఎంపీపీ మధుమతి, ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు, ఈవో నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు. ఐనవోలు మల్లికార్జునస్వామి కల్యాణ మహోత్సవంలో భాగంగా ఒగ్గు పూజరులు ఆలయ ఆవరణలో రాష్ట్రంలోనే అతి పెద్ద పెద్దపట్నం వేశారు. 50 ఫీట్ల పొడవు, వెడల్పుతో వివిధ రకాల రంగులతో సర్వాంగ సుందరంగా తీర్చిద్దిదారు. కాగా, జాతరలో బందోబస్తు నిర్వహించిన పర్వతగిరి సీఐ రాజగోపాల్, ఐనవోలు ఎస్సై పస్తం శ్రీనివాస్ భక్తులు, మీడియా ప్రతినిధులలతో దురుసుగా ప్రవర్తించడమే కాకుండా అమర్యాదగా మాట్లాడారు. అలాగే వీఐపీలు, డోనర్లు, వివిధ శాఖల అధికారులను లోపలికి తీసుకువెళ్లే ద్వారానికి తాళం వేసి, కేవలం పోలీసు శాఖ అధికారులను మాత్రమే దర్శనానికి తీసుకెళ్లడం చర్చనీయాంశంగా మారింది.

ఎల్కతుర్తి : కరీంనగర్‌కు బయల్దేరుతున్న బీఆర్ఎస్ నాయకులు

కమలాపూర్ : కేటీఆర్ సభకు తరలిన ఉప్పల్ బీఆర్ఎస్ శ్రేణులు

కరీంనగర్‌కు భారీగా తరలివెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు

ఎల్కతుర్తి/భీమదేవరపల్లి/కమలాపూర్, మార్చి 23 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కరీంనగర్‌లో నిర్వహించిన ఉమ్మడి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఎల్కతుర్తి మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ నేతృత్వంలో వివిధ గ్రామాల నుంచి కార్యకర్తలు ఎల్కతుర్తికి చేరుకోగా, ప్రత్యేక వాహనాల్లో ర్యాలీగా కరీంనగర్‌కు వెళ్లారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలో ఈ సమావేశంలో కేటీఆర్ శ్రేణులకు దిశానిర్దేశం చేసినట్లు కార్యకర్తలు చెప్పారు. కరీంనగర్‌కు వెళ్లిన వారిలో మండలాధ్యక్షుడు పిట్టల మహేందర్, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, నాయకులు ఎల్తూరి స్వామి, తంగెడ మహేందర్, గొల్లె మహేందర్, తంగెడ నగేశ్, కడారి రాజు, హింగె శివాజీ, గుండా ప్రతాప్‌రెడ్డి, దేవేందర్‌రావు, వెంకటేశ్‌యాదవ్, అల్లకొండ రాజు, గుండేటి సతీశ్, వినయ్, శ్రీకాంత్‌యాదవ్, యాళ్ల మోహన్‌రెడ్డి, చెవుల కొమురయ్య, దుగ్యాని సమ్మయ్య, యాళ్ల తిరుపతిరెడ్డి, పెద్ది తిరుపతిరెడ్డి, రావుల ప్రదీప్, ప్రవీణ్, ఉట్కూరి కార్తీక్, అంబాల రాజుకుమార్, చిట్టిగౌడ్, కోరె రాజ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశానికి భీమదేవరపల్లి మండలంలోని వివిధ గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. మండలాధ్యక్షుడు మండల సురేందర్, నాయకులు మాడిశెట్టి కుమారస్వామి, కొండ్ర రజనాచారి, శనిగరం సదానందం, ఏనుగు సత్యవతి, సుకుమార్, కండె చక్రపాణి, గూడెల్లి రాజి రెడ్డి, కడారి శ్రీనివాస్, ఎర్రోజు వినయ్ ఉన్నారు. కమలాపూర్, ఉప్పల్, శనిగరం, గూడూరు, మర్రిపల్లిగూడెం, కన్నూరు, భీంపల్లి, శంభునిపల్లి తదితర గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ శ్రేణులు కరీంనగర్‌కు తరలివెళ్లారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు కరీంనగర్ సన్నాహక సమావేశానికి హాజరు అవుతుండటంతో బీఆర్ఎస్ శ్రేణులు భారీగా వెళ్లారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటం వద్ద ఫొటోలు దిగి అభిమానం చాటుకున్నారు. ఉప్పల్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సంపత్‌రావు, మాజీ సర్పంచ్‌లు ర్యాకం మొండయ్య, దేవేందర్‌రావు, మాజీ కో ఆప్షన్ సభ్యుడు చోటేమియా, నాయకులు స్వామి, రాజు, శ్రీధర్‌రావు, ఉపేందర్, రాజ్‌కుమార్ ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హనుమకొండ, మార్చి 23 : హనుమకొండ టౌన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆపరేషన్స్ డీఈ సాంబారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బాలసముద్రం సబ్ స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2.30గంటల వరకు రాంనగర్, పోలీస్ హెడ్ క్వార్టర్స్, స్కాలర్ స్కూల్, గోకుల్‌నగర్ ఏరియాలో మధ్యాహ్నం 3నుంచి 5.30 గంటల వరకు భీష్మనగర్, శ్రీనివాస కాలనీ, బాలసముద్రం, అపోలో ఆస్పత్రి ఏరియాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, ప్రజలు సహకరించాలని కోరారు.

రైతు సంఘం నూతన కమిటీ కార్యవర్గం ఎన్నిక

భీమదేవరపల్లి, మార్చి 23 : రైతు సంఘం భీమదేవరపల్లి మండల నూతన కార్యవర్గం ఎన్నిక జరిగినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరి రాములు ఒక ప్రకటనలో తెలిపారు. మండలాధ్యక్షుడిగా సన్నిల రవి, ప్రధాన కార్యదర్శిగా బోడ బాలరాజు, ఉపాధ్యక్షుడిగా తాళ్లపల్లి కుమారస్వామితో పాటు 15మంది సభ్యులతో కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు వెల్లడించారు. రైతు సంఘం నాయకులు కుమారస్వామి, లక్ష్మారెడ్డి, తిరుపతిరెడ్డి, కిషన్, కుమారస్వామి, రమేశ్ పాల్గొన్నారు.

గుడిచెరువులో చేపల మృత్యువాత

చెరువులో మృతి చెందిన చేపలు

శాయంపేట, మార్చి 23 : మండలంలోని పెద్దకోడెపాక గుడి చెరువులో చేపలు మృత్యువాత పడ్డాయి. ఈ ఘటన ఆదివారం జరిగింది. గుడి చెరువు పనుల కోసం చెరువు నీళ్లను వదిలినట్లు చెప్పారు. నీళ్లన్ని పోవడంతో ఎండ వేడిమికి చేపలు మృతి చెందగా, మత్స్యకారులకు రూ.లక్షల నష్టం వాటిల్లినట్లు చెప్పారు.

రేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హనుమకొండ, మార్చి 23 : హనుమకొండ టౌన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆపరేషన్స్ డీఈ సాంబారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బాలసముద్రం సబ్ స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2.30గంటల వరకు రాంనగర్, పోలీస్ హెడ్ క్వార్టర్స్, స్కాలర్ స్కూల్, గోకుల్‌నగర్ ఏరియాలో మధ్యాహ్నం 3నుంచి 5.30 గంటల వరకు భీష్మనగర్, శ్రీనివాస కాలనీ, బాలసముద్రం, అపోలో ఆస్పత్రి ఏరియాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, ప్రజలు సహకరించాలని కోరారు.

రైతు సంఘం నూతన కమిటీ కార్యవర్గం ఎన్నిక

భీమదేవరపల్లి, మార్చి 23 : రైతు సంఘం భీమదేవరపల్లి మండల నూతన కార్యవర్గం ఎన్నిక జరిగినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరి రాములు ఒక ప్రకటనలో తెలిపారు. మండలాధ్యక్షుడిగా సన్నిల రవి, ప్రధాన కార్యదర్శిగా బోడ బాలరాజు, ఉపాధ్యక్షుడిగా తాళ్లపల్లి కుమారస్వామితో పాటు 15మంది సభ్యులతో కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు వెల్లడించారు. రైతు సంఘం నాయకులు కుమారస్వామి, లక్ష్మారెడ్డి, తిరుపతిరెడ్డి, కిషన్, కుమారస్వామి, రమేశ్ పాల్గొన్నారు.

గుడిచెరువులో చేపల మృత్యువాత

చెరువులో మృతి చెందిన చేపలు

శాయంపేట, మార్చి 23 : మండలంలోని పెద్దకోడెపాక గుడి చెరువులో చేపలు మృత్యువాత పడ్డాయి. ఈ ఘటన ఆదివారం జరిగింది. గుడి చెరువు పనుల కోసం చెరువు నీళ్లను వదిలినట్లు చెప్పారు. నీళ్లన్ని పోవడంతో ఎండ వేడిమికి చేపలు మృతి చెందగా, మత్స్యకారులకు రూ.లక్షల నష్టం వాటిల్లినట్లు చెప్పారు.

రేపు ఉచిత 'రుమటాలజీ' వైద్య శిబిరం

హనుమకొండ చౌరస్తా, మార్చి 23 : హనుమకొండ కాకాజీకాలనీలోని శ్రీఏషియన్ రుమటాలజీ సెంటర్‌లో ఈ నెల 25న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటలకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రముఖ సీనియర్ రుమటాలజిస్ట్, ఇమ్యునాలజిస్ట్ సునీల్ తెలిపారు. మోకాళ్ల నొప్పులు, మెడ, నడుము నొప్పులతో బాధపడేవారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని, ఈ శిబిరంలో ఎముకల సాంద్రత పటుత్వాన్ని తెలిపే బీఎండీ టెస్ట్ (రూ.3 వేలు) ఉచితంగా చేయనున్నట్లు పేర్కొన్నారు. 9966554455, 7893588057 నంబర్లలో పేర్లు రిజిస్టర్ చేసుకోవాలని నిర్వాహకుడు మధుకర్ తెలిపారు.

కనులపండువగా ఐనవోలు మల్లన్న కల్యాణం

స్వామి కల్యాణ మహోత్సవ పూజ కార్యక్రమంలో పాల్గొన్న మార్నేని రవీందర్‌రావు, భక్తులు

ఐనవోలు, మార్చి 23 : బలిజె మేడాలమ్మ, గొల్ల కేతమ్మ సమేత ఐలోని మల్లికార్జునస్వామి కల్యాణ మహోత్సవం ఆదివారం కనుల పండువగా జరిగింది. కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. పూజా కార్యక్రమాల్లో టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, మాజీ ఎంపీపీ మధుమతి, ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు, ఈవో నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు. ఐనవోలు మల్లికార్జునస్వామి కల్యాణ మహోత్సవంలో భాగంగా ఒగ్గు పూజరులు ఆలయ ఆవరణలో రాష్ట్రంలోనే అతి పెద్ద పెద్దపట్నం వేశారు. 50 ఫీట్ల పొడవు, వెడల్పుతో వివిధ రకాల రంగులతో సర్వాంగ సుందరంగా తీర్చిద్దిదారు. కాగా, జాతరలో బందోబస్తు నిర్వహించిన పర్వతగిరి సీఐ రాజగోపాల్, ఐనవోలు ఎస్సై పస్తం శ్రీనివాస్ భక్తులు, మీడియా ప్రతినిధులలతో దురుసుగా ప్రవర్తించడమే కాకుండా అమర్యాదగా మాట్లాడారు. అలాగే వీఐపీలు, డోనర్లు, వివిధ శాఖల అధికారులను లోపలికి తీసుకువెళ్లే ద్వారానికి తాళం వేసి, కేవలం పోలీసు శాఖ అధికారులను మాత్రమే దర్శనానికి తీసుకెళ్లడం చర్చనీయాంశంగా మారింది.

పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలి

బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

పన్నులు వసూలు చేస్తున్న కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్, మార్చి 23 : సకాలంలో పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. అదివారం పన్నుల వసూళ్ల తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మండిబజార్, వరంగల్ చౌరస్తా, స్టేషన్ రోడ్డు, హంటర్ రోడ్డు, కాజీపేట ప్రాంతాల్లో పర్యటించి పన్నుల వసూళ్లను పరిశీలించారు. ఈ నేపథ్యంలో పలు కమర్షియల్ భవనాల యాజమాన్యాల నుంచి రూ.లక్ష 57 వేలు వసూలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సుదీర్ఘకాలంగా పన్నులు చెల్లించని బకాయిదారులకు రెడ్ నోటీసులు జారీ చేశామన్నారు. స్పందించకుంటే ఆస్తులు జప్తు చేస్తామని హెచ్చరించారు. మార్చి 31లోగా పన్నులను కార్పొరేషన్ ఈ సేవ కేంద్రాల్లో చెల్లించొచ్చన్నారు. బల్దియా యాప్ www.gwmc.gov.in ద్వారా చెల్లించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి, ఎంహెచ్‌వో రాజేశ్, పన్నుల అధికారి రామకృష్ణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ గోల్కొండ శ్రీనివాస్, ఆర్ఐలు లింగమూర్తి, సోహెయిల్ పాల్గొన్నారు.

డంపింగ్‌యార్డు వద్ద చికెన్ వ్యర్థాలను అడ్డుకున్న కమిటీ

వ్యర్థాల వాహనాలను అడ్డుకుంటున్న గ్రామస్తులు

మడికొండ, మార్చి 23 : మడికొండ శివారులోని చెత్త డంపింగ్‌యార్డులో చికెన్ వ్యర్థాలను పడేసేందుకు వచ్చిన వాహనాలను డంపింగ్‌యార్డు తొలగింపు అడ్‌హక్ కమిటీ సభ్యులు అడ్డుకున్నారు. నగరంలోని చికెన్ సెంటర్లలో సేకరించిన వ్యర్థాలను డం పింగ్ యార్డు చుట్టుపక్కల పడేసేందుకు భారీ కంటైనర్‌తో పాటు పలు వాహనాలు యార్డుకు చేరుకున్నాయి. వ్యర్థాలను పడేస్తున్నారని సమాచారం అందుకున్న కమిటీ సభ్యులు, ప్రజలు అక్కడికి చేరుకుని ఆందోళనకు దిగారు. బల్దియా అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో శానిటేషన్ సిబ్బంది అక్కడికి వచ్చి కార్పొరేషన్ అనుమతితోనే వ్యర్థాలను సేకరిస్తున్నారని, పదిహేను రోజుల్లోగా ప్రైవేట్ స్థలం తీసుకుని అక్కడ పడేస్తారని చెప్పారు. ఇప్పటికే యార్డు వల్ల తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నామని, ఇప్పుడు ఈ వ్యర్థాలతో కుక్కల బెడద తీవ్రంగా పెరుగుతుందని, నీరు కలుషితం అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రోడ్డుప్రమాదంలో ఇద్దరి మృతి

పవన్, మహేశ్ (ఫైల్)

హనుమకొండ సబర్బన్, మార్చి 23 : హసన్‌పర్తి మండలం పెద్దచెరువు క్రాసింగ్ వద్ద ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృత్యువాత పడ్డారు. హసన్‌పర్తి ఎస్‌హెచ్‌వో చేరాలు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని సీతంపేటకు చెందిన దుర్గం పవన్, పౌతు మహేశ్ బైక్‌పై హసన్‌పర్తికి వచ్చి తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో పెద్దచెరువు ధర్మశాల వద్ద టిప్పర్ ఢీకొన్నది. ఈ సంఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. మృతుల బంధువుల ఫిర్యాదు మేరకు టిప్పర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. అలాగే వంగపహాడ్ గ్రామంలో ముస్కు తరుణ్ బైక్‌పై వెళ్తుండగా ఆటో ఢీకొన్నది. తరుణ్‌కు తీవ్రగాయాలు కాగా, హాస్పిటల్‌కు తరలించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

గేటెడ్ కమ్యూనిటీ ఇండిపెండెంట్ హౌసెస్



★ గోపాలపురం (HNK), 0% వడ్డీతో సులభ వాయిదాలతో సొంత ఇంటి కలను సాకారం చేసుకోండి. KUDA Approved గేటెడ్ కమ్యూనిటీ ఇండిపెండెంట్ హౌసెస్ (2BHK) సెల్: 6305185315.
NTW-332483

EAPCET NEET
ONLINE CRASH COURSE
30 days @ Rs 8888/-
TEST SERIES
5 Grand Tests @ 888/-
50% Discount Today
Call: 8645 322 633
Jatadhara Ed Tech

WANTED
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330667-All

WANTED
jobs Apply Now!
★ WANTED Telecallers in Education Sector. Salary 10,000/- Full time & part time 5,000/- Incentives are 10,000/- per Admission Cont:9908432153 & 7288826032.
NTW-6572

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

అనుమానాస్పదంగా వృద్ధురాలి మృతి

ఎల్కతుర్తి, మార్చి 23 : మండలంలోని గోపాల్‌పూర్ గ్రామానికి చెందిన మోడెం రాజమ్మ(72) మృతి చెందగా, కూతురు ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు ఎల్కతుర్తి ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు. రాజమ్మకు ఒక కూతురు ఉండగా, కూతురుని చిన్నప్పుడే అమ్మ